

# ఆటవిక జాతుల్లో నృత్యాలు

డా॥ చిగిచర్ల కృష్ణారెడ్డి

**ఖోండులు:** వీరి నివాసం ఒరిస్సాలోని గంజాంజిల్లాలో ఉంటున్నారు. వీరు 'కుయి, కంది లేక ఖోండ్' భాషలను మాట్లాడుతారు. ఏప్రిల్ నెలలో ప్రారంభమయ్యే వేటకాలం పెళ్ళిళ్ళరుతువు. చాలా గ్రామాల్లో పెళ్ళియీడు యువకులకు, యువతులకు వేరే శాలలుంటాయి. వారు ఆ శాలల్లో రాత్రుళ్ళు పడుకొంటారు. వాటిని 'ధంగఢా' అంటారు. యువకులు రాత్రిసమయంలో జట్లుగా పొరుగూరి వెళ్ళి అక్కడుండే పడుచులతో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ రాత్రి గడిపి వస్తారు. ఈ నృత్యగానాలతో కలిగిన పరిచయాలు క్రమంగా వివాహాలకు దారి తీస్తాయి. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తమ సంతానాన్ని ఈ విధంగా పరిచయాలు పెంచకోడానికి ప్రోత్సహిస్తారు.

**కోయ:** కోయలు గోదావరికిరువైపులా, ఇంద్రావతీ సంగమ ప్రాంతం నుంచి ఖమ్మం మెట్టు వరకు, ఉత్తరాన బస్తరు , విశాఖ జిల్లాలో మలకనగిరి వరకు వ్యాపించి యున్నారు. 'కోయభాష' నే మాట్లాడుతారు. తెలుగు కూడా మాట్లాడుతారు. పోడు వ్యవసాయం ప్రధాన వృత్తి. కొండమ్మ , బైరమ్మ మొదలగు కొండ దేవతల్ని కొలుస్తారు. పంట వచ్చినపుడు కోయలు విందు చేస్తారు. ఆ విందులో అందరూ నృత్యాలలో పాల్గొంటారు. సంవత్సరానికోమారు 'చైత్రోత్సవం' చేస్తారు. ఇది పెద్ద కోలాహలంగా జరుపుతారు. బాగా తాగి నృత్యాలతోనే నెలంతా గడిపేస్తారు. యువతీ యువకులు వేర్వేరు పంక్తులుగా నిలబడి నృత్యాలు చేస్తారు. వీరి నృత్యం బాగా ప్రాచుర్యం అయ్యింది.

**చెంచులు, యానాదులు:** మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నారు. వీరిని చెంచు యానాదులనీ, యానాది చెంచులని అంటారు నివాసం నల్లమల. రుతువుని బట్టి ఆహారం వెతుక్కుంటూ మకాములు మారుస్తారు. వీరు గుహల్లోనూ, చెట్లుకింద నివసిస్తారు. చెంచులకు, యానాదులకు ప్రత్యేకమైన పాటలంటూ లేవు. తత్కాలిన సమస్యల మీద నోటికి వచ్చినట్టు అప్పటికప్పుడే పాట కట్టేస్తారు. నృత్యాలూ అంతే డప్పు చప్పుడుని బట్టి ఎవరికి తోచినట్టు వారు గంతులేయ్యటమే. సంవత్సరానికోమారు ఇప్పపువ్వు సారాయి రుతువులో బాగా తాగి ఒళ్ళెరగని ఆనందంతో నృత్యాలు చేస్తారు. నెమలి నృత్యం, నల్లకోతి నృత్యంతో వారు వేటాడే విధానాన్ని ప్రదర్శిస్తారు.

**కొండరెడ్లు:** వీరు ఒకప్పటి పాల్వంచ సంస్థాన మండలంలోనూ తూర్పు గోదావరి వన్యప్రాంతంలోనూ నివసిస్తున్నారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో 'మామిడి పండుగ' చేస్తారు. ఈ పండుగలో భూదేవత ముత్యాలమ్మ, కొండదేవతను 'ఓగోగులపూడి ముత్యాలమ్మ నీ కొలువు చేస్తున్నాము తల్లీ' అని ప్రస్తుతిస్తూ పాడుతూ నృత్యం చేస్తారు. ఆదేవతను ఆహ్వానిస్తారు.



వివిధ వాణిజ్య ప్రకటనలకు
ఈక్రింది చిరునామా వారిని సంప్రదించండి

వాణిజ్య ప్రకటన దారులకు 5% రిబేటు ఇవ్వబడును

సబ్-ఏజెంట్లు కావలెను

శ్రీ శ్రీనివాస అడ్వటైజర్స్
డోర్ నెం. 21-434,
శ్రీ సాయిబాబా గుడి దగ్గర,
మచిలీపట్నం - 521 001

మీ అందమైన ఫోటోలకు నేడే విచ్చేయండి



ప్రో ॥ మైలవరపు హరి
హరి స్టూడియో
డిజిటల్ కలర్ ల్యాబ్ & వీడియో
రామానాయుడు పేట, మచిలీపట్నం
ఫోన్ : 27677